# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి చర్యలు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**టి మీడియా, మార్చి 9, ఖమ్మం:**పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఆసుపత్రి లో పారిశుద్ధ్యం పనులు పక్కగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఖమ్మం నగరం శ్రీనివాస నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆర్యోగ కేంద్రం ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ పరిసరాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులను కలెక్టర్ పరిశీలించారు. ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, చెత్త పేరుకుపోకుండా ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగులకు వైద్యం కు ఉపయోగించిన వ్యర్థాలు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు మిగతా 3లో

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 41
సంచిక : 169
పేజీలు : 3

మంగళవారం, మార్చి 10, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# పిస్తాహౌస్ అధికారులకు నేస్తం

- మున్సిపల్ రికార్డుల్లో నివాస భవనం
- ఫుడ్ చైన్ పేరుతో జీఎస్టీ లైసెన్స్
- నాన్ వెజ్,వెజ్ కి ఒకే కిచెన్
- పన్నీర్ బిర్యానీలో చికెన్ పీస్ లు

**టి మీడియా, మార్చి 9, ప్రత్యేక ప్రతినిధి :** ఖమ్మం నగరం లో మరో అధికారిక అవినీతితో ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న బిర్యానీ సెంటర్ ల బాగోతం బయట పడింది. మున్సిపాల్టి కి నివాస భవనంగా పన్ను చెల్లిస్తూ అందులో రోజువారీ లక్షల్లో వ్యాపారం చేస్తూ,ఫుడ్ సప్లయర్ పేరుతో జీ ఎస్టీ లైసెన్స్ పొంది హైద్రాబాద్ లో పేరుగాంచిన బిర్యానీ హౌస్ బ్రాంచ్ అంటూ బోర్డు పెట్టి అదే సంస్థ పేరుతో జీ ఎస్టీ కస్టమర్ నుండి జీఎస్టీ వసూలు చేస్తున్న వైనం బయట పడింది.ఇటీవల ఒక ఎన్ఆర్ఐ కుటుంబం పన్నీర్ బిర్యానీ తీసుకుంటే అందులో చికెన్ పీస్ లు బయట పడ్డాయి. కారణం. ఒకే కిచెన్ లో చట్ట విరుద్ధంగా వెజ్, నాన్ వెజ్ తయారీ ఉన్నట్లు బయట పడింది. ఖమ్మం నగరం లోని కొత్త బస్టాండ్ ప్రక్కన ఉన్న

**" పిస్తా హౌస్" వివరాలు పరిశీలిస్తే...**

ఖమ్మం నగరం లో 100 కు పైగా బిర్యానీ పాయింట్లు ఉన్నాయి. వీటిలో కొన్ని పేరున్న సంస్థ ల బ్రాంచి కు బోర్డులు పెట్టుకుని నడుపుతున్నారు.మరి కొందరు ఏకంగా నఖిలీ జీ ఎస్టీ బిల్లులు కూడా ఇవ్వడం ద్వారా వినియోగ దారులకు టోకరా ఇస్తున్నారు.ఆంధ్ర ప్రదేశ్ నుండి నగరానికి వలస వచ్చిన వ్యక్తి వేర్వేరు పేర్లు,రేట్ల తో ఒకే రకం బిర్యానీ విక్రయం చేస్తున్నారు. ప్రజా ఆరోగ్య చట్టం, పన్నులు చెల్లింపులు,మున్సిపల్ చట్టాలు వీరికి వర్తించవు.అందుకు నిదర్శనం హైద్రాబాద్ "శాలిబండ "కేంద్రంగా 1997 లో ఏర్పటు అయిన "పిస్తా హౌస్ "లోగో తో అదే పేరుతో ఖమ్మం కొత్తబస్టాండ్ ప్రక్కన 11-10-268/4 ఇంటి నెంబర్ లో



(బండి మురళీ మోహన్ యాజమాని)బైపాస్ వెంబడి నెలకొల్పరు.అదే పిస్తా హౌస్ పేరుతో జీ ఎస్ టి /ఎస్ జీ ఎస్ టి కలిపి బిల్లు లో 5 శాతం అడిగి అదనంగా వసూలు చేస్తున్నారు.బిల్లు పై ఉన్న జీ ఎస్టీ నెంబర్ ఖమ్మం నగరం కు చెందిన" ఏం వి ఆర్ వి" ఫుడ్ చైన్ అనే పేరున2024 లో ఖమ్నన్..ఖమ్మం పట్టణ డిపార్ట్ మేంట్ కోడ్ తో జారీ చేసిన లైసేన్స్ ది.ప్రతీ రోజు లక్ష ల్లో వ్యాపారం జరుగుతున్న ఈ హౌస్ కేవలం జీ ఎస్టీ పెరితో రోజుకు రూ.30వేలు టోకరా వేస్తోంది అనేది తెలుస్తోంది.

**రివిజన్ తరువాత కూడా నివాసం**

ఖమ్మం మున్సిపల్ రికార్డు లు ప్రకారం2026 జనవరి 31 న నివాసముగా ఉన్న బురాన్ పురం రెవిన్యూ పరిధి లో ఇంటి నెంబర్ 11-10-268/4(పిస్తా హౌస్ ఉన్న నిర్మాణం )ఆస్థి పన్ను రివిజన్ చేసారు.అంతకు ముందు ఏడాదికి రు 8,527లు ఉంది. నివాసం గానే ఉన్నదని పాత పన్ను కొనసాగించారు. మున్సిపల్ ఎసిపి నెత్రుత్వం లో రివిజన్ రిపోర్ట్ తయారీ అయినట్లు తెలుస్తోంది. 2024లోనే వ్యాపార అవసరాలకు వినియోగం ప్రారంభం అయినా అధికారులకు కనిపించక పోవటం వెనుక భారీ అవినీతి ఉన్నట్లు తెలుస్తోంది.

**జీఎస్టీ మోసం**




పిస్తా హౌస్ బిల్లు పై 36ఊాద్గ్గఖీవీ2039ఇ121 జీఎస్టీ నెంబర్ ఉంది.ఆ నెంబర్ 23 ఫిబ్రవరి 2024 న ఎంవిఆర్వి ఫుడ్ చైన్ పేరుతో ఖమ్మం లో జారీ అయింది.పిస్తా హౌస్ ప్రధాన కార్యాలయం హైద్రాబాద్ లో ఉంది.

**ఒకే కిచెన్**

మాంసాహారం, శాఖహారం రెండు ఒకే కిచెన్ లో వండటం ఇక్కడ సహజంగా మారింది.అందుకు నిదర్శనంగా ఒక ఎన్ఆర్ఐ కుటుంబం కు పన్నీర్ లో చికెన్ పీస్ లు వచ్చాయి. కారణం అడిగితే కిచెన్ లో జరిగిన పొరపాటు అంటూ క్షమాపణ చెప్పారు.ఇటువంటివి నగరం లో అనేకం ఉన్నాయి.(మరికొన్ని వివరాలు మరో కథనం లో )






# ప్రైవేట్ వైద్యంపై ప్రశ్నలు

**-నల్లగొండలో మరోనఘటన**

**టీ మీడియా, మార్చి 9, నల్లగొండ :** నల్లగొండ జిల్లాలో మరో విషాదకర సం ఘటన చోటు చేసుకుంది. జ్వరంతో ఆసుపత్రికి వెళ్లిన ఓ రైతు ప్రాణం కోల్పోవడంతో కుటుంబ స భ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యం పై మరోసారి తీవ్ర ప్రశ్నలు లేవనెత్తు తున్న ఘటనగా ఇది మారింది.నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం రాజపేట గ్రామానికి చెంది న రైతు దాసరి నాగయ్య మూడు రోజుల క్రితం జ్వరం కార ణంగా నల్లగొండ లోని పెరుమళ్ల ఆసుపత్రికి చికిత్స కోసం వ చ్చాడు. సాధారణ జ్వరం తో వచ్చిన నాగయ్య పరిస్థితి ఒక్కసారిగా విషమించి, చివరకు ప్రా ణాలు కోల్పోయాడని కుటుంబ స భ్యులు చెబుతున్నారు.సంఘటన పూర్వపరాలు ఇలా ఉన్నాయి. నాలుగు రోజుల పాటు ఆ సుపత్రిలో చికిత్స పేరుతో నాలుగు లక్షలకు పైగా డబ్బులు వసూలు చేశారని నాగయ్య కుటుంబ సభ్యు లు ఆరోపిస్తున్నారు. మాకు చికిత్స చేయలేమని ముందే చెప్పి ఉంటే మేము వేరే ఆసుపత్రికి తీసుకెళ్లేవాళ్లమని వారు క న్నీటి పర్యంతమయ్యారు.నల్లగొండ అన్సారీ కాలనీలో ఈ ఘటనతో ఉద్రిక్తత నెల కొంది. ఆసుపత్రి ప్రాంగణంలో నాగయ్య కుటుంబ సభ్యుల రోద నలు అందరినీ కంటతడి పెట్టిస్తున్నాయి. నాగయ్యకు ఇద్ద రు కుమార్తెలు, ఒక కుమారు డు ఉండగా, కుటుంబం దుః ఖంలో మునిగిపోయింది. నాగయ్య మిగతా 3లో



# ప్రభుత్వ టీచర్ హత్య కలకలం

**టి మీడియా, మార్చి 9, భద్రాద్రి కొత్తగూడెం :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో

# ఖమ్మంలో ఉద్రిక్తత..

## జాగృతి అధ్యక్షురాలు కవిత అరెస్ట్..

**టీ మీడియా, మార్చి 9, ఖమ్మం** :జిల్లా వెలుగుమట్ల బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన జాగృతి అధ్యక్షురాలు కవితను అరెస్ట్ చేశారు పోలీసులు. ఖమ్మంలోని గ్గా సెంటర్ దగ్గర నిరసన చేపట్టిన కవితను అరెస్ట్ చేశారు ఖమ్మం 3 టౌన్ పోలీసులు. కవితతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మెన్ విశరధన్ మహారాజ్, జాగృతి కార్యకర్తలను అరెస్ట్ చేశారు




పోలీసులు. అంతకు ముందు బాధితులను పరామర్శించిన కవిత కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.గతంలో వెలుగుమట్ల బాధితుల ఇళ్ళు కూల్చేందుకు



ప్రయత్నించిన బీఆర్ఎస్ ఇప్పుడు పాపాలను కడుక్కుంటోందని అన్నారు.మరిన్ని కనుగొనండివిద్య వార్తలుక్రీడా వార్తల సేవప్రభుత్వ పథకాల సమాచారంవెలుగుమట్ల బాధితుల ఆవేదన చూస్తే కడుపు తరుక్కుపోతోందని..ప్రభుత్వానికి, మిగతా 3లో




## సైబర్ ,ట్రాఫికింగ్ పై అవగాహన సదస్సు.

**టీ మీడియా ,మార్చి 9 ,కొణిజర్ల :**ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఖమ్మం సంయుక్తంగా అంగన్వాడీ టీచర్లకు మనుషుల అక్రమ రవాణా మరియు సైబర్ ట్రాఫికింగ్‌పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీడీపీఓ కమల ప్రియ, ఎసిడిపిఓ రోజారాణి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ఒక అంతర్జాతీయ సమస్య అని, ముఖ్యంగా మహిళలు చిన్నారులు దీని బారిన పడుతున్నారని తెలిపారు. ప్రేమ, పెళ్లి, ఉద్యోగం పేరుతో మోసం చేసి అమ్మాయిలను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి దారుణంగా హింసకు గురిచేస్తున్నారని అన్నారు. అంగన్వాడీ టీచర్లు సమాజంలో అవగాహన కల్పించి అక్రమ రవాణా నివారణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.ప్రజ్వల సంస్థ సమన్వయ కర్త అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ శిక్షణలో అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్ మరియు సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అరుణ, రాజ్యలక్ష్మి ,ప్రజ్వల సిబ్బంది మిథాలీరాజ్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన డిఈఓ

**టీ మీడియా, మార్చి9, చింతూరు:**చింతూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహిస్తున్న, ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని విద్యాశాఖ అధికారి(డిఈఓ ) నాగమల్లేశ్వరరావు సోమవారం సందర్శించి,తనిఖీ నిర్వహించారు. 193 మంది విద్యార్థులకు గాను 176 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో అన్ని సౌకర్యాలతో జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. డిఈఓ వెంట చీఫ్ సూపర్నిడెంట్ సన్యాసిరావు, డిపార్ట్మెంటల్ అధికారులు ఆదయ్య పాల్గొన్నారు.



## మోడల్ విలేజిగా తీర్చిదిద్దడమే న ధ్యేయం

**-సర్పంచ్ కంచం గోపి**

**టి మీడియా, మార్చి 9,మధిర :**మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో గత కొన్ని నెలలుగా నెలకొన్న పారిశుధ్య త్రాగునీరు ,డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి ఆ గ్రామ సర్పంచ్ కంచం గోపి పంచాయతీ సిబ్బందితో సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు. తను సర్పంచిగా గెలిచిన తర్వాత అనేక పారిశుధ్య కార్యక్రమాలను , త్రాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. భవిష్యత్తులో రాయపట్నం గ్రామాన్ని మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ నరేష్ , గ్రామ వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

**-జిల్లా కలెక్టర్ అంకిత్**

**టీ మీడియా, మార్చి 9, భద్రాద్రి కొత్తగూడెం:**ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు.జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.

**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు**

అశ్వాపురం మండలం వేములూరు గ్రామానికి చెందిన కొమరం నాగమణి తనకు ఇంటి స్థలం ఉన్నప్పటికీ ఇల్లు లేదని, ఇటీవల జరిగిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తనకు ఇల్లు ఉన్నట్లు చూపించారని పేర్కొన్నారు. అందువల్ల తన పరిస్థితిని పరిగణలోకి తీసుకుని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. ఇల్లందు మండలం రొంపేడు గ్రామానికి చెందిన సుశీల తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనలో భాగంగా గృహజ్యోతి పథకం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి లబ్ధి అందలేదని తెలిపారు. ఈ దరఖాస్తును పరిశీలించి తగు చర్యల కోసం ఇల్లందు ఎంపీడీవోకు కలెక్టర్ ఎండార్స్ చేశారు.బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన మాదాబత్తుల రమణ ఇంటర్ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసి 77 శాతం అంగవైకల్యంతో బాధపడుతున్నానని, కుటుంబ పోషణ భారంగా మారిందని తెలిపారు. జీవనోపాధి కోసం దివ్యాంగుల స్కూటీ మంజూరు చేయాలని కోరగా, దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. పాల్వంచకు చెందిన కోలా శ్రీను తన



కుమారుడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ 13--02--2026న అనారోగ్యంతో మరణించాడని తెలిపారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులుగా కుటుంబ పోషణ భారంగా మారిందని, తన కుమారుడికి సంబంధించిన బకాయి వేతనాలు తమకు అందించడంతో పాటు తమపై ఆధారపడిన కుమార్తెకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిపై తగు చర్యల కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి కలెక్టర్ ఎండార్స్ చేశారు.బూర్గంపాడు మండలం సారపాకకు చెందిన బిటియా ఏసు తన తండ్రి అనారోగ్య కారణాలతో 2021లో మరణించారని, ఆ సమయంలో మరణ ధ్రువీకరణ పత్రం పొందలేకపోయామని తెలిపారు. ఇటీవల మరణ ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ సమస్య ఎదురవుతోందని పేర్కొన్నారు. ఈ దరఖాస్తును పరిశీలించి తగు చర్యల కోసం భద్రాచలం సబ్ కలెక్టర్‌కు ఎండార్స్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు అథ్లెటిక్స్‌లో రాణించాలి

**డిప్యూటీ మేయర్ సిరిపురం లలిత కుమారి**

**టీ మీడియా, మార్చి 9, పాల్వంచ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్వంచ శ్రీనివాస్ కాలనీ లోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి రిలే కార్నివాల్ అథ్లెటిక్స్ ఎంపికల పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురం లలిత కుమారి హాజరై ఒలింపిక్ జెండాను ఊపి పరుగు పందెం పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అథ్లెటిక్స్‌లో పురుషులతో పాటు మహిళలు కూడా చురుకుగా పాల్గొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా నలుమూలల నుండి సుమారు వందమంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. ఎండను కూడా లెక్కచేయకుండా క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం అభినందనీయం అని పేర్కొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇటీవల రాష్ట్ర అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో సీఎం కప్ సాధించి రాష్ట్ర ఛాంపియన్‌గా నిలిచిందని గుర్తుచేసిన ఆమె, అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించి జిల్లా పేరును దేశవ్యాప్తంగా నిలబెట్టాలని క్రీడాకారులకు సూచించారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్



కార్యదర్శి కె. మహీధర్ మాట్లాడుతూ, ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 15వ తేదీన హన్మకొండలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ పోటీలను జిల్లా అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేంద్ర ఆధ్వర్యంలో పీటీలు ఎర్రయ్య, శ్వేతా నిర్వహించారు.

# సమస్యలపై మూడు దశల పోరాటం

**టీ మీడియా ,మార్చి 9, మదిర :** టి ఎస్ యు టిఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కెజిబివి ,సమగ్ర శిక్షా ఉద్యోగులు నల్ల రిబ్బన్ ధరించి నిరసన కార్యక్రమాన్ని కెజిబివి ఎర్రుపాలెం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలోలిటీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కంచర్ల శ్రీనివాసరావు నంద్రు వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు నీలం సైదారావులి మాట్లాడుతూ -- కెజిబివి, సమగ్ర శిక్షా ఉద్యోగులను తక్షణమే విద్యాశాఖలో విలీనం చేసి, ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా పే స్కేల్ అమలు చేయాలని గతంలో సమ్మె చేసిన కాలానికి ప్రభుత్వంతో చర్చలు నడిపి ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు 29 రోజుల జీతాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నప్పటికీ స్థిరమైన వేతనం, భద్రత లేకుండా పని చేయడం చాలా బాధాకరమని తెలిపారు.కెజిబివి సమగ్ర శిక్షా ఉద్యోగులకు న్యాయం చేయాలని ఈ మూడు దశలు పోరాటంలో భాగంగా ఈరోజు నిరసన కార్యక్రమం జరపడం జరిగిందని ఈనెల 16వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాని ఈ నెల 20వ తేదీన హైదరాబాదులో జరిగే అసెంబ్లీ ముఖ్య కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మన సమస్యల పరిష్కరించే వరకు పోరాట మార్గాన్ని



విడవద్దని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ కే సరిత, కే కృష్ణవేణి ,కే సులోచన ,కవిత ,అరుణ ,శ్రావణి ,దేవి ప్రియ, జయంతి ,అలేఖ్య, నాగమణి,జ్యోతి,ప్రభావతి, విజయలక్ష్మి, రేణుకాదేవి ,తదితరులు పాల్గొన్నారు.

## 108 సిబ్బంది జ్వర బాధితులకు సకాలంలో వైద్య సేవలు

**నవతెలంగాణ - ఆళ్ళపల్లి**

మలేరియా జ్వరంతో బాధపడుతున్న బాధితులకు ఆళ్ళపల్లి 108 వాహన సిబ్బంది సకాలంలో స్పందించి, వారికి వైద్య సేవలు అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ఛత్తీస్గఢ్ రాష్ట్రం నుండి వలస వచ్చి జీవిస్తున్న మాడే దేవ, తాటి కోసయ్య కుమారులు తాటి ఆకేష్, మాడే గణేష్ గత మూడు రోజులుగా మలేరియా జ్వరంతో బాధపడుతున్నారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న 108 వాహన సిబ్బంది పరమ సునీల్ కుమార్, ఈఎటీ భాగ్యమ్మ ఘటనా స్థలానికి చేరుకొని వైద్యులు సూచనలతో రోగులకు వైద్య పరీక్షలు అందించి సాధారణ స్థితి తీసుకువచ్చారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆళ్ళపల్లి ప్రాథమిక కేంద్రానికి తరలించారు. సకాలంలో స్పందించి వైద్య సేవలు అందించిన 108 సిబ్బందిని పలువురు పెద్ద వెంకటాపురం గ్రామస్తులు అభినందించారు.

# ఖమ్మంలో ఉద్రిక్తత..

రాజకీయ నాయకులకు ఈ ఆడబిడ్డల ఉసురు తగులుతుందని అన్నారు.పరీక్షల సమయంలో పుస్తకాలతో సహా ఇళ్లను కూల్చేశారని.. బాధితుల ఆవేదన, బాధ కొన్ని రాజకీయ పార్టీలకు ఎగ్జిబిషన్ గా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి, జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు ఈ సమస్యపై మాట్లాడాలని.. బాధితుల ఇళ్లు కూల్చిన చోటే వారికి కొత్త ఇళ్లు కట్టివ్వాలని డిమాండ్ చేశారు కవిత. రాష్ట్రంలో పేదలపై జులుం నడుస్తోందని.. పెద్ద వాళ్ల బిల్డింగ్ ల జోలికి వెళ్లటం లేదని అన్నారు. బాధితుల సమస్య పరిష్కారమయ్యే వరకు వారితో కలిసి పోరాటం చేస్తామని అన్నారు కవిత.ప్రభుత్వానికి, నాయకులకు ఇక్కడున్న ఆడబిడ్డల ఉసురు తగులుతుందని..ఒక ఆడబిడ్డ ఏడిస్తేనే ఇంటికి మంచిది కాదు... అలాంటిది ఇంత మంది ఆడబిడ్డల ఆవేదన చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని అన్నారు కవిత. పిల్లల ఎగ్జామ్స్ సమయంలో తల్లితండ్రులు ఎంతో ఆందోళనతో ఉంటారని.. కానీ ఎగ్జామ్స్ సయమంలో పుస్తకాలతో సహా రాత్రికి రాత్రే బుల్డోజర్లతో ఇళ్లను కూల్చేశారని అన్నారు. బాధితుల ఇళ్లు కూల్చేస్తే చాలా మంది రాజకీయ నాయకులు ఎగ్జిబిషన్ చూసినట్టు చూసి వెళ్లారని మండిపడ్డారు.బాధితులను చూసి వెళ్ళటానికి ఇక్కడికి రాలేదని..వాళ్ళ సమస్యలు సావధనంగా విని...వాటిని ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించి మెప్పించేందుకు వచ్చానని అన్నారు కవిత. బాధితులతో పాటు ఇక్కడ విశారదన్ మహారాజ్ గారు కూడా ఉన్నారని... ఆయన పట్టుపడితే వదలరని అన్నారు కవిత. ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ, ప్రజా సంఘాలతో పాటు జాగృతి కూడా మీకు తోడుగా ఉందని..ఒక పరిష్కారం వచ్చే వరకు కూడా మనం సమస్యను వదలకుండా పోరాటం చేద్దామని అన్నారు కవిత.

# ప్రైవేట్ వైద్యంపై ప్రశ్నలు

ఆరోగ్యం విషమించి న ప్పటికీ ఆసుపత్రి సిబ్బంది సరైన సమాచారం ఇవ్వలేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.మా పేషెంట్‌ను చూపించండని అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహ రించారని వారు అంటున్నారు.మరింత ఆశ్చర్యకర విష యం ఏమిటంటే, నాగయ్య ప్రాణాలు పోయిన తర్వాత కూ డా అతన్ని అంబులె న్స్ లో హైదరాబాద్‌కు తీసుకెళ్లామని చెప్పారని కుటుంబ సభ్యులు ఆ రోపిస్తున్నారు. అదే సం దర్భంలో నిజం బయటపడిందని వారు తెలిపారు.ఇంకా తీవ్రఆరోపణగా నాగయ్య చెల్లెలుసరిత ఆసుపత్రి వైద్యులను ప్రశ్నించగా తనపై దాడి జరిగిందని ఆమె చెబు తోంది.ఈ ఘటనలో అ సలు నిజం ఏమిటి వైద్యుల నిర్ల క్ష్యం కారణమా లేదా బాధితుడి ఆరోగ్య పరిస్థితి చికిత్సకు సహక రించక ప్రాణాలు కోల్పోయాడా అన్న ప్రశ్నలు ప్రశ్నలు గానే మిగిలాయి. ఈ ప్రశ్నలకు సమాధానం రావాలంటే ఆ సుపత్రి నిర్వహణ మ రియు వైద్యులు చికిత్స విధానం పై పూర్తి వివరణ ఇవ్వాల్సి ఉంది. ఇ లాంటి ఘటనలు జరు గుతున్నప్పటికీ వైద్య ఆరోగ్య శాఖ స్పందన లేకపోవడంపై కూడా ప్రజలుఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్లగొండలో ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యం పై మరోసారి పెద్ద చర్చ మొదలైంది.

# ప్రభుత్వ టీచర్

ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కవిత అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.స్థానికుల సమాచారం ప్రకారం, మృతురాలు కవిత ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ కుటుంబంతో కలిసి కొత్తగూడెం పట్టణంలో నివసిస్తోంది. అయితే మృతురాలి భర్త నాగేశ్వరరావుకు తన వదినతో వివాహేతర సంబంధం ఉందని కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తీవ్ర విభేదాలు నెలకొన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై తరచూ వాగ్వాదాలు జరుగుతుండగా, ఇటీవల ఈ గొడవలు మరింత తీవ్రమయ్యాయని స్థానికులు చెబుతున్నారు.ఈ క్రమంలోనే జరిగిన గొడవలో కవితను భర్త నాగేశ్వరరావే హత్య చేశాడని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఘటన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మరియు బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై మృతురాలి కుటుంబ సభ్యులు కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తంప్రభుత్వఆసుపత్రికితరలించినట్లుసమాచారం.ఘటనకు గల అసలు కారణాలు ఏమిటి, హత్య ఎలా జరిగింది అనే అంశాలపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.ఇదిలా ఉండగా, ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించగా, ప్రభుత్వ ఉపాధ్యాయురాలి మృతి పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్‌బిఐటిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






**టి మీడియా, మార్చి 9,ఖమ్మం:** స్త్రీ అనేక పాత్రలలో తన వంతుగ సమాజ నిర్మాణంలో కీలక పాత్రను పోషిస్తున్నట్లు యస్.బి.ఐ.టి. కళాశాల జాయింట్ సెక్రటరీ గుండాల కవిత తెలిపారు. కుటుంబ వ్యవస్థను బలపరచడంతో ఆర్థికంగా, సామాజికంగా స్థిరమైన దేశాన్ని నిర్మించగలుగుతన్నారని వారు అభిప్రాయపడ్డారు. సోమవారం స్థానిక కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కవిత జ్యోతిప్రజ్వలన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శతాబ్దాలుగా అనుభవించిన అణిచివేతను, అవమానతలను గుర్తు చేస్తూ నేడు ఆకాశంలో సగం–అవకాశాలలో సగం అని ఉద్యమించే స్థాయికి ఎదగడానికి పోరాడిన స్త్రీ మూర్తులను వారు కొనియాడారు. మహిళలు తమపై తాము నమ్మకం కలిగి ఉండాలని, తద్వారా స్వయం శక్తిగా ఎదిగే అవకాశం ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. కేవలం 15000 మంది మహిళలతో ఆరంభమైన మహిళా ఉద్యమం నేడు ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుపుకునే స్థాయికి తీసుకురాగలిగిందని, ఇది స్త్రీ శక్తికి నిదర్శనం అని వారు అభిప్రాయపడ్డారు. అధిక పని గంటలు, తక్కువ వేతనం మరియు ఓటు హక్కు లేకపోవడం వంటి సామాజిక రుగ్మతులను ఇలా పోరాడి సాధించినవేనని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ స్త్రీలను పూజించక పోయినా, గౌరవించటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ మహిళలు బయటి ప్రపంచాన్ని అర్థంచేసుకుని తన పాత్రను దిద్దుకోవాలని తద్వారా దేశాభివృద్ధిలో తన కంటూ స్థానాన్ని నిర్మించుకోవాలని సూచించారు. తదనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినుల నృత్య ప్రదర్శన, సాంప్రదాయ వేషధారణ మరియు వ్యాసరచన పోటీలలోని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, మహిళా అధ్యాపకులు డా॥ కె. స్వార్థి, డా॥ సుప్రియామీనన్, డా॥ పద్మావతి, డా॥ కె. యోజన, యస్. నాగమణి, యస్. సవిత, యస్. సరిత, పి. గ్లోరివిక్టోరియా, పి. హిమబింధు, కె. మీనా, సాహిస్తామీర్జా, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి

**టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్**

**టి మీడియా, మార్చి 9, కొణిజర్ల:** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్–ఎస్ఏ)లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన మూడు దశల పోరాటంలో భాగంగా, సోమవారం కొణిజర్ల కేజీబీవీలో ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా షేక్ రంజాన్ మాట్లాడుతూ, కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే విద్యాశాఖలో విలీనం చేయాలని కోరారు. గత ప్రభుత్వం ప్రకటించిన వేతన శ్రేణిని (పే స్కేల్) అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అందుతున్న అరకొర జీతాలతో కుటుంబ పోషణ భారంగా మారిందని, ఏళ్ల తరబడి సేవలు అందిస్తున్నా ఉద్యోగ భద్రత లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖలో విలీనం చేసి ప్రాథమిక వేతనం వర్తింపజేయాలి అని సూచించారు.సర్వీసును పరిగణనలోకి తీసుకుని ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలి.ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే వీరికి కూడా ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలి. గతంలో 29 రోజుల పాటు చేసిన సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను వెంటనే



విడుదల చేయాలి. పాఠశాలల్లో కేర్ టేకర్లను తక్షణమే నియమించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మాదాల ప్రసాద్, ఉపాధ్యక్షులు దీఢి శ్రీనివాసరావు, కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షా సిబ్బంది మరియు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**టి మీడియా, మార్చి 9,ఖమ్మం:** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు.వెలుగుమట్ల భూదాన్ భూములకు చెందిన సిరికొండ కళ్యాణి తన ఇల్లు కూల్చేశారని, తనకు ప్రభుత్వం తరపున అందించే సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం అర్బన్ మండలంలో సారధి నగర్ కు చెందిన గాలి నాగేశ్వరమ్మ తాము గత 40 సంవత్సరాలుగా నివసిస్తున్న ఇంటిని రోడ్డు విస్తరణలో తొలగించాలని చూస్తున్నారని, తమకు ఆర్థిక సహాయం చేసి, మరోచోట ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామ సర్పంచ్ కొండూరి పరిశుద్ధ రావు గ్రామంలో రైతులు పండించిన మొక్కజొన్న మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధరపై కొనుగోలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మార్క్ ఫెడ్ అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం పట్టణానికి చెందిన దళిత వర్గీయులు గత ప్రభుత్వంలో 320 మంది లబ్ధిదారులకు దళిత బంధు నిధులు మంజూరి



అయి ఉన్నాయని, వాటిని తమకు మంజూరు చేసి యూనిట్లు ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కు రాస్తు పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

**నవతెలంగాణ-కరకగూడెం**

మండలంలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు నిర్వహించనున్నట్లు పినపాక ఏఈ వేణుగోపాల్ తెలియజేశారు. టీజీ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్.వి. వేణుగోపాల్ చారితో పాటు ఇతర అధికారులు హాజరవుతారని తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ మార్పు, వోల్టేజ్ హెచ్చు తగ్గులు, నూతన సర్వీస్ మంజూరు, సర్వీస్ రద్దు తదితర సమస్యలపై వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చని తెలిపారు. ఫిర్యాదులను ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. మణుగూరు సబ్‌డివిజన్ పరిధిలోని కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.